# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు : గురువారం 29 మే 2025

DIGITAL EDITION


# 14 రకాల పంటల మద్దతు ధర పెంపు



ప్రజా గొంతుక డెస్క్ పెట్టుబడి వ్యయం పెరిగి వ్యవసాయం మరింత కష్టంగా మారుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ పంటలకు మద్దతు ధరలను పెంచుతూ తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర కల్పించింది. 2018-19 కేంద్ర బడ్జెట్ ప్రకటనకు అనుగుణంగా ఈ కనీస మద్దతు ధర పెంపు జరిగిందని వివరించారు. నైజర్‌సీడ్‌కు క్వింటాలుకు రూ. 820తో అత్యధిక ఎంఎంస్పీ లభించింది. రాగులకు రూ. 596, పత్తికి రూ. 589, నువ్వులకు రూ. 579 చొప్పున మద్దతు ధరను పెంచారు. క్వింటాల్ వరిపై రూ. 69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ. 2369కి చేరింది. పప్పు ధాన్యాల విషయానికి వస్తే కందులు రూ. 450, పెసర్లు రూ. 86, మినుములు రూ. 400 పెంచారు. నూనె గింజల విషయానికి వస్తే. వేరుశనగ రూ. 480, పొద్దుతిరుగుడు రూ. 441, సోయాబీన్‌కు రూ. 436 చొప్పున పెంచారు. ఈ క్రమంలోనే ఈ 14 పంటలకు ఎంఎస్పీ కోసం రూ. 2.07 లక్షల కోట్లు కేటాయించినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

# నేతన్నలకు రూ.లక్షలోపు రుణమాఫీ



ప్రజా గొంతుక డెస్క్ సీఎంరేవంత్ రెడ్డి చేనేత కార్మికుల రుణాలు మాఫీ చేస్తామని గడిచిన సెప్టెంబరులో ప్రకటించారు. తాజాగా వీటికి సంబంధించి జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ అయ్యాయి. 2017 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు చేనేత కార్మికులు తీసుకున్న రుణాలు మాఫీ కానున్నాయి. దీంతో వృత్తి అవసరాల కోసం రుణాలు తీసుకుని, తిరిగి చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న కార్మికులకు ఊరట కలగనుంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం ఒక్కో కార్మికుడికి రూ. లక్ష లోపు రుణాలు మాఫీ కానున్నాయి. మాఫీ కాక, కొత్త రుణాలు అందక కొంత కాలంగా ఇబ్బందులు పడుతున్నామని, మార్గదర్శకాలు వచ్చిన నేపథ్యంలో అధికారులు మాఫీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కార్మికులు కోరుతున్నారు. ఈ రుణాలు మాఫీ చేయడం వల్ల తమకెంతో లబ్ధి చేకూరతుందని అంటున్నారు.

# పంట నష్ట పోయిన రైతులకు 51 కోట్ల నష్ట పరిహారం విడుదల

- ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో అకాలవర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు 51 కోట్ల నష్ట పరిహారం విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం
- దాదాపు 29 జిల్లాల్లో 41,361 మంది రైతులకు సంబంధించి 51,528 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని అధికారులు అంచనా
- దీనికి సంబంధించిన రూ. 51 కోట్లు నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం





# 4 ఎకరాలకు పైగా ఉన్న రైతులకు శుభవార్త

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందించే రైతు భరోసా పథకంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. ఇప్పటివరకు 3.5 ఎకరాల వరకు భూమి కలిగిన రైతులకు మాత్రమే ఈ పెట్టుబడి సాయం అందించగామరో పది రోజుల్లో 4 ఎకరాలు లేదా అంతకంటే ఎక్కువ భూమి ఉన్న రైతుల ఖాతాల్లోనూ నిధులు జమ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ.. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. గత ప్రభుత్వ రైతుబంధు పథకం స్థానంలో రైతు భరోసా పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తోంది. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ. 15 వేలు చొప్పున ఏటా పెట్టుబడి సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రైతులకు హామీ ఇచ్చింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో.. ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని తర్వాత ప్రకటించింది. ఈ నిధులను ఎకరాకు రూ. 6 వేలు చొప్పున రెండు విడతలుగా (ఖరీఫ్, రబీ) రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారు.

# రాజ్యసభకు కమల్‌హాసన్



ప్రజా గొంతుక డెస్క్ స్టార్ హీరో కమల్ హాసన్ ఇప్పుడు రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వనున్నారు. రాజ్యసభ ఎన్నికలు జూన్ 19, 2025న జరగనున్న నేపథ్యంలో తమిళనాడులోని డీఎంకే పార్టీ తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. జాబితా ప్రకారం పి. విల్సన్, ఎస్. ఆర్. శివలింగం, కవిన్నా సల్మాల పేర్లను రాజ్యసభ ఎన్నికల అభ్యర్థులుగా ప్రకటించారు. దీంతోపాటు మక్కల్ నీది మయ్యం తరపున కమల్ హాసన్ పేరును తీర్మానం చేస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. రాజ్యసభకు కమల్ హాసన్ ను పంపించనున్నట్లు ఎంఎన్ఎం తెలిపింది. తమిళనాడులోని అధికార డీఎంకే, మక్కల్ నీది మయ్యం పార్టీ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం కమల్ హాసన్ ను రాజ్యసభకు పంపిస్తామని అధికారిక పార్టీ డీఎంకే వెల్లడించింది.

# టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు



ప్రజా గొంతుక డెస్క్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఎన్నికయ్యారు. కడపలో జరుగుతున్న మహానాడు వేదికగా టీడీపీ శ్రేణులు.. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడీపీ మహానాడు రెండోరోజు వర్ల రామయ్య వేలాది మంది కార్యకర్తల సమక్షంలో అధ్యక్ష ఎన్నికల ఫలితాన్ని ప్రకటించారు. అనంతరం టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా.. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు చంద్రబాబుకు అభినందనలు తెలియజేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. 1995లో మొదటిసారిగా టీడీపీ పగ్గాలు చేపట్టిన చంద్రబాబు.. గత 30 ఏళ్లుగా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

# సాగునీటిని ఆదా చేయండి - భావి తరాలకు అందించండి:

ప్రజా గొంతుక న్యూస్ మే 28/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కొత్తగూడెం ముందస్తు రుతుపవనాల నేపథ్యంలో రైతులకు సాగునీటి నిర్వహణపై అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని టేకులపల్లి మండలం, తొమ్మిదవ మైలు తండ గ్రామంలో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేవీకే సమన్వయకర్త డాక్టర్ వి. లక్ష్మీనారాయణమ్మ రైతులకు విలువైన సూచనలు అందించారు. డాక్టర్ లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో కురుస్తున్న వర్షాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రతి రైతు తమ పంట పొలాల్లో రెండు గుంటల విస్తీర్ణంలో నీటి కుంటలను నిర్మించుకోవాలని సూచించారు. ఈ కుంటలను ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ శాఖ ఉచితంగా ఏర్పాటు చేస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె వివరించారు. అధికంగా కురిసిన వర్షాన్ని ఈ నీటి కుంటలలో నిల్వ చేసుకోవడం ద్వారా వర్షాభావ పరిస్థితులలో పంటలకు నీరందించి అధిక దిగుబడి పొందవచ్చని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లాల్ చంద్, కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త ఎస్. శివ, మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి అన్నపూర్ణ, మండల విస్తరణ అధికారి శ్రీ రమేష్, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు, అలాగే పలువురు రైతు సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు సాగునీటిని సమర్థవంతంగా నిర్వహించుకోవడంపై అవగాహన కల్పించడంలో ఎంతగానో తోడ్పడింది.

# దామోదర వీర సావర్కర్ 142 వ జయంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




భారత్ వికాస్ పరిషత్ కొమరం భీమ్ శాఖ చౌటుప్పల్ ఆధ్వర్యంలో వినాయక దామోదర్ వీర సావర్కర్ 142 వ జయంతి పురస్కరించుకొని పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ బ్రాంచ్ సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు మాట్లాడుతూ..భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు హిందూ మహాసభ అధ్యక్షుడు , అనైక్యత, అంటరానితనం, సాంఘిక దురాచారాలతో కష్టాలు పడుతున్న హిందూ సమాజంలోని అసమానతలు రూపుమాపి జాతిని సమైక్యం చేసేందుకు నడుం బిగించిన హిందూ సమాజ సంఘ సంస్కర్త , సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యత తీసుకురావడానికి సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసి సామాజిక సమరసతకు బాటలు వేసిన ఆద్యుడు,"మతం మారడం జాతీయత మారడంతో సమానం" అని ప్రకటించిన జాతీయవాది. రెండు యావజ్జీవ కారాగార శిక్షలు అనుభవించిన స్వాతంత్ర్య సంగ్రామ యోధుడు దేశం కోసం కుటుంబాన్ని ఆస్తిని అన్నింటినీ తృణప్రాయంగా అర్పించిన త్యాగశీలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు చికూరి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు శివకుమార్, పీడీలు లింగయ్య శోభ అనిల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు నందమూరి తారకరామారావు

ఘనంగా నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలో నటసార్వభౌమ, తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. మండల ఉపాధ్యక్షులు మరీదు బరకయ్య జండా ఆవిష్కరణ చేయగా, సీనియర్ నాయకులు పాటిబండ్ల సుబ్బారావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ 1923వ సంవత్సరంలో నిమ్మకూరులో జన్మించిన ఎన్టీఆర్, ఆరు కోట్ల మంది ఆంధ్రుల అందగాడిగా, సినీ ప్రపంచంలో తిరుగులేని రారాజుగా వెలుగొంది, తదనంతరం 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, తొమ్మిది నెలల కాలంలో అధికారంలోకి వచ్చి కూడు గూడు గుడ్డ నినాదంతో పరిపాలన కొనసాగించారని, అన్ని వర్గాలకు రాజకీయ ప్రవేశం కల్పించడంతోపాటు, రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రైతులకు యాభై హార్స్ పవర్ ఉచిత విద్యుత్తు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, లాంటి సంస్కరణలతో పరిపాలన కొనసాగించి తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. ప్రపంచం నలుమూలల తెలుగువారి ఖ్యాతిని విస్తరింప చేశారని, తెలుగుజాతి ఉన్నంతవరకు తెలుగు వారి గుండెల్లో ఎన్టీఆర్ నిలుస్తారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల నాయకులు మండేపూడి గొర్కే, మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీనివాసరావు, సంద్ర ప్రసాద్, వట్టికుండ నవీన్,వనమా అశోక్,ఎస్ కే అఫ్రాన్, ఎస్ కే ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



# స్పిన్రోల్ ద లాండ్రీ ప్లానెట్ ను ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సింహపురి కాలనీ వాసులు కౌశిక్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసుకున్న స్పిన్రోల్ ద లాండ్రీ ప్లానెట్ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ రఫత్, సంజీవ రెడ్డి, గణేష్ , మురళి కృష్ణ%ఎ% కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి

" నందమూరి యువసేన నాయకులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



దండు మల్కాపురం గ్రామంలో నందమూరి యువసేన నాయకులు శ్యాంసుందర్ నివాసంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది శ్యాంసుందర్ మాట్లాడుతూ తెలుగురాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు అని అన్నారు.తెలుగు ప్రజల గుర్తింపు విశ్వవ్యాప్తం చేసిన ఎన్టీఆర్ కు కేంద్ర ప్రభుత్వం భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ప్రజా సంక్షేమం,రాజకీయ,సినిమా సాంస్కృతిక రంగాల్లో వారు చేసిన కృషి,కోట్లాది హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది అన్నారు ఈ కార్యక్రమంలో పబ్బు శ్రీనివాస్ గౌడ్,సిలువేరు భిక్షపతి,రాచర్ల భద్రయ్య,అప్పిసు లింగస్వామి,చందుపట్ల సాయి నేత,పాల్గొన్నారు

# రైతులకు మెరుగైన విత్తనాలు అందించాలి...

అందించేందుకు అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు,సీడ్ కంపెనీలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని,

-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్అన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజా గొంతుక):






జోగులాంబ గద్వాల జిల్లా ఐడీఓసీ సమావేశ హాల్లో పత్తి విత్తన ఉత్పత్తిపై వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్ కంపెనీలు,సీడ్ ఆర్గనైజర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం వర్షాలు అనుకూలంగా ఉన్నాయి కాబట్టి పంట నష్టం లేకుండా, రైతులకు మంచి ఆదా యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో పత్తి విత్తనాలే ప్రధాన ఆదాయ మార్గం కావడంతో,సుమారు 30,000 ఎకరాల్లో సాగు కొనసాగుతూ 35,000 నుండి 40,000 మంది రైతులు విత్తన ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. అధికారులు,సీడ్ ఆర్గనైజర్లు,సీడ్ కంపెనీలు పరస్పరం సమన్వయంతో పనిచేసి, రైతులకు మంచి దిగుబడి కలగడాని కీ,అందరికి లాభం చేకూరడానికీ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ ఏడాది విత్తన ఉత్పత్తి సంబంధించి కంపెనీలు తమ కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని సూచించారు.గత సంవత్సరానికి చెందిన మొత్తం విత్తన ఉత్పత్తి వివరాలతో పాటు,ఎంతమంది రైతుల విత్తనాలు గోట్ పరీక్షలో ఉత్తీర్ణమయ్యిందో,ఎంత పరిమాణం విఫలమైందో వివరించిన జాబితాను సమర్పించాలని స్పష్టంగా ఆదేశించారు.సీడ్ ఉత్పత్తి చేస్తున్న రైతులకు సీడ్ కంపెనీలు సాంకేతిక సహాయం అందించాలన్నారు. ఎండ, భారీ వర్షాలు,తెగుళ్ళు, వ్యాధులు వంటి కష్టకాల పరిస్థితు ల్లో ఎలా వ్యవహరించాలో కంపెనీలు క్రమం తప్పకుండా రైతులకు నిపుణుల సహకారంతో శిక్షణ ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పత్తి విత్తనాల సాగులో బాల కార్మికులను ఎట్టి పరిస్థితుల్లోనూఅనుమతించబడదని,అలాంటి ఘటనలు ఎదురైతే కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జగ్గు నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,ఏ డి ఎ సంగీతలక్ష్మి, టెక్నికల్ ఏడీఏ రమేష్,మండల వ్యవసాయ శాఖ అధికారులు,సీడ్ కంపెనీల ప్రతినిధులు,సీడ్ ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య

మే 28 (ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:





ధర్మసాగర్ మండల హెడ్ క్వాటర్ లో డాక్టర్ అప్పయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి హెచ్ సి ధర్మసాగర్ ను ఆకస్మికంగా సందర్శించారు అనంతరం ఒకటో వ సబ్ సెంటర్ నీ తనిఖీ చేసి అన్ని రిజిస్టర్ లు అప్డేట్ ఉన్నాయా లేదా అని పరిశీలించారు సిస్టర్స్ ఆశలకు దిశ నిర్దేశం చేశారు గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీ చేయించేట్టు ప్లాన్ చేసి నార్మల్ డెలివరీ లు చేయించాలి టిబి కేసులను క్రమం తప్పకుండా మందులను అందించి మందులు వేయించాలని రోజు సర్వే చేసి జ్వరం బాధితులను గుర్తించి మందులు ఇవ్వాలనీ ఇమ్యూనియేషన్ క్రమం తప్పకుండా వేయాలని సమయ పాలన పాటించాలని చెప్పారు క్యాన్సర్ రోగుల దగ్గరకి వెళ్లి రెగ్యులర్ గా మందులు వాడుతున్నారా లేదా చూడాలని చెప్పారు ఈ కార్యక్రమం లో డాక్టర్ బి అరుణ మెడికల్ ఆఫీసర్, బి నెహ్రూ చంద్ నాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్స్, డాక్టర్ మహేందర్, డాక్టర్ అలేఖ్య, డాక్టర్ శృతి, డాక్టర్ భారతి, రుచిత, డాక్టర్ కవిత, డాక్టర్ శ్వేత , సూపర్వైజర్స్ ,ప్రసన్న కుమారి, రామ్ మోహన్, ఏ ఎన్ ఎం లు, హెల్త్ అసిస్టెంట్, లు తదితరులు పాల్గోన్నారు....

# భారీగా నిషేదిత గంజాయిని పట్టుకున్న జిల్లా పోలీసులు

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాహన తనిఖీలలో నాలుగు కోట్ల పదిహేను లక్షల రూపాయల విలువ చేసే నిషేదిత గంజాయిని స్వాదీనం చేసుకున్న పోలీసులు.విశ్వసనీయ సమాచారం మేరకు జూలూరుపాడు పోలీసులు మరియు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని పడమట నర్సాపురం గ్రామ పంచాయతి ఆఫీస్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో హెచ్ఆర్55 ఏహెచ్7375 అను నంబరు గల ఐచర్ వ్యాన్ ను ఆపి తనిఖీ చేయగా 830.540 (ఎనిమిది క్వింటాల ముప్పై కిలోల ఐదు వందల నలభై గ్రాములు) ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది.సుమారుగా 4,15,27,000/- రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడమైనది. ఐచర్ వ్యానులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది. ఐచర్ వ్యానుకు వెనుక భాగంలో అనుమానం రాకుండా ఒక ప్రత్యేకమైన అర తయారు చేసి అందులో ఇట్టి గంజాయిని ప్యాకెట్ల రూపంలో దాచి పెట్టినారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో తులసిపాక గ్రామం నుండి ఇట్టి నిషేధిత గంజాయిని లోడ్ చేసుకొని భద్రాచలం,కొత్తగూడెం,ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి తరలిస్తున్నట్లు విచారణలో తేలింది.ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన ఐచర్ ను మరియు రెండు మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేయడం జరిగినది.పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు. జగ్రామ్, %ూ/శీ%.పూల్ సింగ్, 41 సంవత్సరాలు వృత్తి : డ్రైవర్. బాసవైకపుర, హతర్ కరి,బెండ్ జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం.రామ్ కుమార్ రామ్ కుమార్ అజారయ్య, తండ్రి. చెదలాల్, 46 సంవత్సరాలు, వృత్తి : డ్రైవర్.బర్రై గ్రామం, బెండ్ జిల్లా, మధ్యప్రదేశ్.కొనుగోలు చేసిన వ్యక్తుల వివరాలు.ప్రదీప్ రాం సేవక్ శర్మ,%ూ/ూ%. రాం సేవక్ శర్మ, 25%ఎతీం%, శంకర్ పురా గ్రామం, మొరేనా జిల్లా, మధ్యప్రదేశ్.దీపక్ చౌదరి, ఢిల్లీ.అమ్మిన వ్యక్తులు.కిలో శంకర్ తండ్రిపేరు కొమ్ము 32 సం పోర్ట్స,నావ గూడెం రామ వారం మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా.వంతల బాబూరావు,ఒడియా కాంప్ చింతూర్ మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా.రామారావు,అల్లూరి సీతారామరాజు జిల్లా.రాములు,అల్లూరి సీతారామరాజు జిల్లా.కిలో సాయి బాబు, తండ్రిపేరు కొమ్ము, 28 సం పోర్ట్స, %=/శీ%. నావ గూడెం రామ వారం మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణాను జిల్లా పోలీసులు సమర్ధవంతంగా అడ్డుకోవడం జరుగుతుంది. 2024 సంవత్సరంలో 112 కేసులలో 8078 కేజిలు, 2025 సంవత్సరంలో ఇప్పటివరకు 3002 కిలోల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ రోజు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగినది. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రవి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్, మరియు సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# చేనేతపరిశ్రమను ప్రభుత్వం పరిరక్షించాలి

సంక్షోభంలో చేనేత పరిశ్రమలి చేనేత రంగ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి
గుండు వెంకటనర్సు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని అభివృద్ధి చేసెందుకు ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమను పరిరక్షించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున చౌటుప్పల్ మండలంలోని మందోళ్లగూడెం గ్రామంలో చేనేత కార్మిక సంఘం సభ్యత్వం నమోదు చేయించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తరువాత అత్యంత ప్రాదాన్యత కలిగిన చేనేత పరిశ్రమ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిర్వీర్యం అవుతుందని అన్నారు. చేనేత కార్మికులు నేసిన బట్టల నైపుణ్యాన్ని ప్రతిభను దేశ విదేశీయులు కొనియాడుతున్నా, వారి జీవన స్థితిగతులను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కాటబత్తిని బీమయ్య,కందగట్ల అంతయ్య, కాటబత్తిని బాలరాజు,కందగట్ల బాలరాజు,గడ్డం వంశీ,గడ్డం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎస్. ఏ సంపత్ కుమార్ చొరువతో

అయిజపిత్రి వాగును శుభ్రం చేస్తున్న అయిజ మున్సిపాలిటీ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజా గొంతుక ):



అయిజ పట్టణానికి అంచున ఉన్న పీత్రీ వాగు దశాబ్దాల తరబడి ముండ్లకంచతో ,మురుగుతో పే రుకుపోవడంతో పట్టణ ప్రజలకు ప్రమాదం ఉన్నదని గుర్తించిన అయిజ వాసులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ గారితో విన్నవించగా శీఘ్రంగా స్పందించిన డాక్టర్ ఎస్,ఏ సంపత్ కుమార్ మున్సిపాలిటీ కమిషనర్ తో మాట్లాడి హిటాచి ఏర్పాటు చేసి దాదాపు మూడు కిలోమీటర్ల మేర శుభ్రం చేసే కార్యక్రమాన్నినేడు అయిజ పట్టణ కమిషనర్ తో కలిసి కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.బింగి దొడ్డి చెరువు నుండి మొదలయ్యే ఈ వాగు అయిజ పట్టణానికి దాదాపు 5 కిలోమీటర్ల వరకు కొనసాగుతుంది ఈ వాగు దశాబ్దాలుగా ముండ్ల కంచెలతో మురుగుతో పేరుకుపోయి వర్షాకాల సమయంలో వాగు నీళ్లన్నీ ఇండ్ల మధ్యకు వచ్చి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.గత ప్రభుత్వాల తో అనేక పర్యాయాలు ప్రజలు విన్నవించిన ప్రయోజనం లేకపోయింది ఈరోజు ఈ వాగుతో ఉన్న ప్రమాదాన్ని సంపత్ కుమార్ గారితో విన్నవించగా యుద్ధ ప్రాతిప దికన స్పందించి తక్షణమే శుభ్రం చేసే ఏర్పాట్లను చేయించడంతో అయిజ ప్రజలు ,రైతులు ,సామాన్యులు,హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్, మేకల నాగిరెడ్డి, కౌన్సిలర్ గిత్తల దేవరాజు, ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ మద్దిలేటి ,మాజీ కౌన్సిలర్ రాజు నారాయ ణ ,నాయకులు బసవరాజు, అధికార ప్రతినిధి మైనర్ బాబు ,దేవేంద్ర ,మల్లికార్జున్ ఇతర రైతులు నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కు రెగ్యులర్ కమిషనర్ ను నియమించాలి.న్యూడెమోక్రసీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కు రెగ్యులర్ కమిషనర్ ను నియమించాలని కోరుతూ కలెక్టరేట్ ఆఫీస్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని కి వినతి పత్రం సమర్పించిన న్యూడెమోక్రసీ బృందం ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన కొత్తగూడెం మున్సిపాలిటీకి కమిషనర్ లేకపోవడంతో ప్రజాపాలన ఇబ్బంది అవుతుందని తక్షణమే పర్మినెంట్ కమిషనర్ను నియమించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం కలెక్టర్ ఆఫీస్ నందు మరియు కొత్తగూడెం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూపాల్వంచ కమిషనర్ మాత్రమే అశ్వరావుపేట కొత్తగూడానికి ఇన్చార్జిగా ఉండటం వలన ప్రజా పాలన ఇబ్బంది అవుతుంది.ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రాజీవ్ వికాసం,లాంటి పథకాలు విషయంలో ప్రజలు కలవడానికి ఇబ్బందికరంగా ఉంది అశ్వరావుపేట పాల్వంచ,కొత్తగూడెం కు దూర ప్రయాణం కావడంతో ప్రయాణభారం కూడా పెరిగిపోయి ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి ఉంటుంది. రెగ్యులర్ కమిషనర్ లేకపోవడంతో పారిశుద్ధ్యం లోపిస్తుందని పార్కులలో చెత్త పెరిగిపోతుందని అర్హులైన వారికి పథకాలు అందకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని ఎవరిని అడగాలో అర్థం కావడం లేదని కావున కొత్తగూడెం నియోజకవర్గ సెంటర్,జిల్లా కేంద్రం కావడంతో లక్షలాది మంది జనం ఉండడంతో రెగ్యులర్ కమిషనర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున రెగ్యులర్ కమిషనర్ ను నియమించాలని వారు కోరారు. అనంతరం కూనంనేని గారు స్పందించి ఈనెల చివరి వరకు అపాయింట్మెంట్ తీసుకునే అవకాశం ఉందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ముసలి సతీష్.సరస్వతి. నరసింహారావు.జోగారావు.మారుతి రావు.సురేష్.తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.బి రోడ్డు కల్వర్టు బిటి రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించిను

-ఎమ్మెల్యే విజయుడు , జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజా గొంతుక):



అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యు లు ఎమ్మెల్సీ %ూ% ఎమ్మెల్యే గారి చొరవతో 3 కోట్ల 50 లక్షల నిధులతో బ్రిడ్జి కల్వర్టు %ూ% ఆరు కిలోమీటర్లు వరకు బీటీ రోడ్డు మరమ్మతూ పనులు ప్రారంభం ప్రారంభించారు. అలాగే అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలో అయిజ నుండి కర్నూల్ రోడ్డు మార్గమ ధ్యలో దర్గా సమీపంలో బ్రిడ్జి కల్వర్టు శిథిల వ్యవస్థలో ఉన్న ఆ బ్రిడ్జి కల్వర్టులను %ూ% 6 కిలోమీటర్ల వరకు బిటి రోడ్డు మరమ్మతుల పనులను చేపట్టేందుకు 3 కోట్ల 50 లక్షల నిధులతో బ్రిడ్జి కల్వర్టు లను %ూ% 6 కిలోమీటర్లు వరకు మరమ్మతు పనులను తొందరగా పూర్తి చేయాల నీ అనంతరం మాట్లాడుతూ భారీ వాహనాలు, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని కావున ఈ యొక్క బ్రిడ్జి కల్వర్టు పనులను తొందర పూర్తి చేయాలని ఆర్ %ూ% బి రోడ్డు ఏఈ అల్తాఫ్, డి ఈ సుభాష్, కాంట్రాక్టర్ నాగయ్య నాయుడు గార్ల తో అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ క్లాస్ పురం నరసింహారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సంకపురం రాముడు, అయిజ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మాల నరసింహులు, యాపదిన్నె మాజీ సర్పంచ్ మద్దిలేటి, బింగి దొడ్డి మాజీ ఎంపిటిసి చిన్న రాముడు, నౌరోజీ క్యాంపు మాజీ సర్పంచ్ భద్రయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేశ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత పద్మశ్రీ అవార్డు అందుకున్న మందకృష్ణ మాదిగ అన్న...

-భారత రాష్ట్రపతి మురుము చేతుల మీదుగా,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజా గొంతుక):



తమ జాతి కోసం జీవితాన్ని అంకితం చేస్తూ అలుపెరగనిపోరాటం చేస్తున్న సామాజిక ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగ అన్నను గుర్తించిన మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత పద్మశ్రీ అవార్డు అందుకున్న శుభసందర్భంగా వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్న రెండు తెలుగు రాష్ట్రాలలో 30 ఏళ్లకు పైగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికోసం వారు చేసిన అలుపెరగని పోరాటానికి దక్కిన గౌరవం ఇది అన్నారు. తెలుగు రెండు రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంఐన మందకృష్ణ అన్నగారికి ఈ అవార్డు దక్కడం చాలా సంతోషకరం అంటూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమ్మవారికి బంగారు కమ్మల వితరణ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రంశ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లక్ష్మీదేవి అమ్మవారికి మల్దకల్ గ్రామానికి చెందిన నరహరి శ్రీనివాసులు శెట్టి దంపతులు రెండు గ్రాముల బంగారు కమ్మలను ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, అర్చకులకు అందజేశారు. అనంతరం వాటిని పూజలు నిర్వహించి అలంకరింపజేశారు. ఈ సందర్భంగా దాతకు స్వామి వారి శేష వస్త్రం, చరిత్ర పుస్తకం అందజేశారు.

# భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులు అర్పించిన

గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 28 (ప్రజా గొంతు):




గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెరగ్రామంలో నల్లగట్టు రాముడుగారి తల్లి బీమక్క అనారోగ్యంతో మృతి చెందిందిన విషయంవెంటనే తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి,ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామ ర్శించి,అంతక్రియల ఖర్చులకు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట,మాజీ ఎంపిటిసి కిష్టప్ప,బాసు గోపాల్, మాజీ సర్పంచ్ సామెలు,బాసు బొజ్జయ్య నాయుడు,ఇందువాసి కర్రెప్ప,పోగాకు ఈరన్న,నాయుడు,డోలు ఈరన్న మరియు తదితరులు ఉన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మే 28)



బుధవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విస్తృతంగా పరిటించారు ముందుగా తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. జూన్ 3 నుంచి భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహణ ప్రణాళికలు సంబంధించిన వివరాలను తాసిల్దార్ రజని నీ అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సిద్దిపేట రోడ్ లో గల మల్లం చెరువు సుందరీ కరణ చేపట్టాల్సిన వాటిపై ఇరిగేషన్ మరియు మున్సిపల్ అధికారులకు కలిసి పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మల్లం చెరువు పర్యాటక ప్రాంతంగా సుందరీకరణలో భాగంగా. ప్రతిపాదనలు సిద్ధం చేసి సుందరీకరణలో గ్రీనరీ, ఫౌంటెన్, సీసీ రోడ్డు, ప్లాంటేషన్, సిటింగ్ ఏరియా .గార్డెన్, పార్కింగ్ స్థలాలు సంబంధిత వివరాలను ప్రజలు ఆహ్లాదంగా గడిపేందుకు నూతన హంగులతో చెరువులను సుందరీకరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, తాసిల్దార్ రజని,మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సజావుగా ధాన్యం కొనుగోలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ 2,80,751.120 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాగొంతుక ( మెదక్ ప్రతినిధి మే 28)





బుధవారం. దండుపల్లి సెంటర్, మనోహరాబాద్ మండల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూదండుపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుధి దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు. ఇప్పటివరకు దండుపల్లి సెంటర్ లో 214 రైతుల నుండి 963.000 మెట్రిక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు.రబీ 2024-25 సీజన్లో 2,53,336.240 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 50,514 మంది రైతులకు 436.51 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.ఈ యాసంగి 2025-26 లో ఇప్పటివరకు రైతుల నుండి 2,80,751.120 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 55,855 మంది రైతులకు 520.25 కోట్లు చెల్లించడం జరిగిందని వెల్లడించారు.ఈ సందర్భంగా ట్యాబు ఎంట్రీ కూడా 100% పూర్తి చేసి రైతుల ఖాతాలో పూర్తి డబ్బులు జమ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.ప్రస్తుతము వరిధాన్యం కొనుగోళ్ళు ముమ్మరముగా జరుగుచున్నవని. సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.మరియు మెదక్ జిల్లా నుండి సిద్ధిపేట జిల్లాకు 54,000 మెట్రిక్ టన్నుల, ధాన్యం తరలింపుకు ఆర్డర్ వచ్చిందని తెలిపారు. కమీషనర్ సివిల్ సప్లీస్, హైదరాబాద్ వేగావంతగా మిగిలిన ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి, మిల్లులకు తరలించి ధాన్య సేకరణ ప్రక్రియ ముగించాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని. అకాల వర్షాలకు రైతులు అధైర్య పడవద్దని, ప్రతి రైతు పండిచిన ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు పూర్తి చేసే వరకు ప్రతి సెంటర్ కూడా పనిచేస్తుందని జిల్లా రైతాంగానికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# 50 మూగజీవలు మృతి - బాధితుడికి కేఎల్ఆర్ ఆపన్నహస్తం

అనారోగ్యంతో చనిపోయిన గొర్రెలు - మేకలు మహేశ్వరం మండలం డీజే తండాలో ఘటన
కేఎల్ఆర్ ట్రస్టు ద్వారా దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 50వేల రూపాయల అందజేయడం జరిగింది
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు, పిడుగుపాటుకు 50 గొర్రెలు - మేకలు చనిపోయాయి.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డీజే తండాలో 50 మూగజీవాలు మృతి చెందిన విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి... కెఎల్ఆర్ ట్రస్టు ద్వారా రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు.భారీ వర్షాలకు పంటలు నష్టపోవడమే కాకుండా మూగజీవలు సైతం అనారోగ్యం పాలవుతున్నాయని దేప భాస్కర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.పిడుగుపాటు, వీధి కుక్కల దాడిలో 50 గొర్రెలు - మేకలు మృత్యువాత పడటం రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్యా నాయక్, కూన యాదయ్య, కాకి ఈశ్వర్ ముదిరాజ్, వత్తుల రఘుపతి, బంగారు గల్లా, లాజర్, సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, సేవియా నాయక్, గోపాల్ నాయక్, మోహన్ నాయక్, రామావత్ గోపాల్, మెగావత్ అర్య, రమావత్ యాది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగాస్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి 102 వ, జయంతి వేడుకలు.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మునుగోడు నియోజకవర్గ మర్రిగూడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 102 వ, జన్మదినోత్సవ సందర్భంగా మర్రిగూడ మండలంలోని వివిధ గ్రామాల నుండి గ్రామ శాఖలు ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు పాల్గొని స్వర్గీయ నందమూరి తారక రామారావు కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్రిగూడ మండల టిడిపి అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు తెలుగు సినీ చరిత్రలో రారాజు తెలుగు రాజకీయాలలో చరిత్ర సృష్టించిన మహానుభావులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు అని అన్నారు. అదేవిధంగా వారి జ్ఞాపకార్థం కొరకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. రాబోయే స్థానిక ఎలక్షన్లో ప్రతి గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక స్వర్గీయ నందమూరి తారక రామారావు 1983లో పార్టీ స్థాపించినప్పుడు నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇప్పటివరకు అదే జెండా మోస్తున్నారు , రెండు రూపాయల కిలో బియ్యం ఇవ్వడం మహిళలకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం మండల వ్యవస్థను తీసుకురావడం ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లు గెలిచి ముఖ్యమంత్రి పదవిని కొనసాగించడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ ,కార్యదర్శి పుప్పాల యాదయ్య ,ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య ,ఉపాధ్యక్షులు గొల్లపూడి చిన్న ,దేవరకొండ సత్తయ్య ,వరికుప్పల శ్రీనివాస్, శ్రీరాములు ,మునగాల శ్రీనివాస్ ,కాస యాదయ్య ,వీరమల్ల మల్లేష్ ,సత్తయ్య ,పగడాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నిజాంపేట్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం 2వ వార్షికోత్సవ వేడుకలకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని హరిహర సుతుడు అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ గురుస్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, నాగార్జున ఆచార్యులు (లాలూ స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... నిజాంపేట్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ అనతి కాలంలోనే అభివృద్ధి చెందిందన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు భక్తులపై తప్పక ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘువేంద్ర రావు, రవి కిరణ్, బాలాజీ నాయక్,బొర్రా దేవి చందు ముదిరాజ్,ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, హరి బాబు, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల

గ్రామాలలో ఇందిరమ్మ రాజ్యం...! ఇంద్రమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహణ %-% ముఖ్య అతిథిగా కందుల సమత ప్రకాష్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చికిరిశ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని పోరండ్ల గ్రామంలో ఈరోజు ఇంద్రమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇల్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. ఇంద్రమ్మ ఇళ్ల ద్వారా ఎంతోమందికి స్వంత గృహం కలగడం జరుగుతోంది అనితెలియజేశారు.కార్యక్రమంలో గోవింద్ స్పెషల్ ఆఫీసర్,పెంజెర్ల యాదయ్య మహేశ్వరం మండలం ఎసి సెల్ జనరల్ సెక్రటరీ,మదిలాపురం పాండు ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షుడు,కమిటీ సభ్యులు:బుడుగు కుమార్,ఇరమని మంజుల,మోడీ మంజుల,పెంజెర్ల మల్లేష్,రాజు స్వర్ణగంటి పంచాయతీ కార్యదర్శి,బుడుగు రాఘవేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు,గూడ దామోదర్ రావు మండలం కురుమ సంఘం ఉపాధ్యక్షుడు,ఎర్ర యాదయ్య, తవిటి పాపయ్య, బుడుగు అంజయ్య,నందిగామ చంద్రశేఖర్,మోడి శేఖర్,జట్ట శ్రీను మాజీ గ్రామ సభ్యుడు అలాగే, మహిళలు,గ్రామస్తులు,నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి ఎర్ర నవీన్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గ్రామస్థుల్లో ఆనందోత్సాహాలను కలిగించింది.

# రెక్కాడితేగానీ.... డొక్కాడని జీవితాలు శ్రీరాములు

కుక్కల దాడిలో గొర్రెల మృత్యువాతజీవనోపాధి కోల్పోయిన డాక్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరాములు అందెల
డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అందెల.... ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డిజి తాండ పరిధిలోని రైతు డాక్య నాయక్ కీ చెందిన 36 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడటం, 20పైగా గాయలపాలు కావడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు డిజి తాండకి వెళ్లి.. డాక్య నాయక్ జరిగిన సంఘటనని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రైతు కీ చెందిన గొర్రెలు పిచ్చి కుక్కల దాడిలో మృత్యువాత పడటం చాలా భాధాకరమైన సంఘటన అని అన్నారు. డాక్య నాయక్ కుటుంబం ఆత్మస్థైరం కోల్పోకుండా దైర్యం గా ఉండాలని కోరారు. ఈ విషయాన్నీ స్థానిక తహసీల్దార్ తో ఫోన్లో మాట్లాడుతూ...డాక్య నాయక్ కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడదని ప్రధాన జీవనదారం పైన దాడి జరిగిందని ప్రభుత్వం తరుపున అధికారులను పంపించి నివేదిక తెప్పించుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా 5 లక్షల ఎక్సగ్రేషియా వచ్చేవిధంగా కృషి చేయాలని కోరడం జరిగింది... ఆ తర్వాత గ్రామ పంచాయతీ కార్యదర్శితో ఫోన్ లో మాట్లాడుతూ జిహెచ్ఎంసి నుండి వీధి కుక్కలను తీసుకువచ్చి గ్రామ శివారులలో వదులుతుంటే మీ సిబ్బంది మీరు నిద్రపోతున్నారా అని ప్రశ్నించడం జరిగింది. ఈ రోజు కుక్కల దాడి లో గొర్రెలు రేపటి నాడు చిన్న పిల్లపైన దాడి జరిగితే పరిస్థితి ఏంటని నిలదీయడం జరిగింది.వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది తో వీధి కుక్కలను గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శ్రీరాములు డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాదిష్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీరాములు యాదవ్, రఘువీర్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యం, హనుమంతు నాయక్, పంతు నాయక్, హరిలాల్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల:

సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ.
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయని సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ తెలిపారు.బుధవారం మహేశ్వరం మండలంలోని కోళ్ల పడకల్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలకుకోళ్ల పడకల్ విలేజ్ సెక్రటరీ ఆధ్వర్యంలో..సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ ఇందిరమ్మ లబ్ధిదారులైన కుమ్మరి జయమ్మ మరియు ఎర్రకోటమ్మ ఇంటి స్థలాలకు ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ప్రోసిడింగులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కృషితో మొదటి విడతలు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశామని ఇంకా అనేక విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎలుకటి కృష్ణ మంగళ కిషోర్ సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి

ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు
ప్రజా గొంతుక న్యూస్,(మే28) సూర్యాపేట:

మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ సూర్యాపేట అభిమాన సంఘం నాయకులు నేరేళ్ల మధు గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా కేంద్రంలోని నల్లాల బావి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, అనంతరం కేక్ కట్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న పాత్రలో నటుడిగా తెలుగుజాతి వారికి సుపరిచితుడని అన్నారు. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన హయాంలో అనేక సంస్కరణలు, రిజర్వేషన్లు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఫలాలు అందేలా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేలా చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, గోపగాని గిరిగౌడ్, కొండగడుపుల సూరయ్య, తప్పెట్ల శ్రీరాములు, గునగంటి మధు, కారింగుల వేణు, కొండా రాజీవ్, పోలగాని ఉపేందర్, ఎలుగూరి వెంకటేశ్వర్లు, గునగంటి వెంకటేశ్వర్లు, గునగంటి కృష్ణ,తోట శ్రీను, పొదిళ్ల హరిరామ ప్రసాద్,నేరేళ్ల జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ కి రామకోటి పుస్తకం అందజేసిన రామకోటి రామరాజు

ప్రజా గొంతుక గజ్వేల్



రామనామమే శాశ్వతమని, ప్రతి ఒక్కరిచే గత 26 సంవత్సరాలనుండి రామనామాన్ని లిఖింపజేపిస్తున్న గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు బుధవారం నాడు కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నర్సింలు కు శాలువ కప్పి రామకోటి పుస్తకాన్ని అందించారు. అందులో శ్రీరామ నామాలను లిఖించి భక్తిని చాటుకున్న ఏసీపీ నర్సింలు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ.... లోక కళ్యాణార్థం తలపెట్టిన 1000కోట్ల లిఖిత రామకోటి మహాయజ్ఞంలో అందర్నీ బాగా స్వాములను చేయడమే లక్ష్యం అన్నారు. పీఠాదుపతులు, రాజకీయ నాయకులతో పాటు అన్ని శాఖలకు చెందిన వారు ప్రతిరోజు రామకోటి సంస్థ అందించిన పుస్తంలో రామ నామాలు లిఖిస్తున్నారన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అమెరికా లాంటి ప్రాంతాలలో మా ద్వారా రామనామాన్ని లిఖిస్తున్నరన్నారు.

# పలు వివాహ శుభకార్యాలకు హాజరైన డా.కోట రాంబాబు...

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న గద్దల అభిలాష్, మెర్సీ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో దోమాందుల సామేలు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బొల్లెపోగు సత్యానందం కంచెపోగు లాజరు శ్రీను మోదుగు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మే30 న చలో కలెక్టరేట్

ఉపాధి హామీ కూలీల ధర్నాను జయప్రదం చేయండి గంగాదేవి సైదులు
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఉపాధి హామీ చట్టరక్షణకై కూలీల సమస్యల సాధనకై డిమాండ్ చేస్తూ ఈ నెల 30న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,మండల కార్యదర్శి బొజ్జ బాలయ్య డిమాండ్ చేశారు.బుధవారం రోజున యాదాద్రిభువనగిరి జిల్లా, చౌటుప్పల మండల పరిధిలోని తూప్రాంపేట మల్కాపురం గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశంలో జరిగిన కూలీల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేదలు వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య పోరాటం తోపాటు వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి వందరోజుల పని గ్యారంటీ కోసం తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని సక్రమంగా అమలు చేయకుండా నిధులను క్రమక్రమంగా తగ్గిస్తూ ఎత్తివేయాలని కుట్ర చేస్తుందన్నారు, గత సంవత్సరం 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉండగా 90 వేల కోట్లు ఖర్చు చేసిన పాలకులు ఈ సంవత్సరం 86 వేల కోట్ల రూపాయలకు తగ్గించిందన్నారు.దీంతో కూలీల జాబ్ కార్డులు, పని దినాలు పెద్ద ఎత్తున తగ్గించడం జరుగుతుందన్నారు పథకం ప్రారంభంలో 2005 సంవత్సరంలో కూలీలందరికీ పనిముట్లు గడ్డపార పార తట్ట గొడ్డలి లాంటివి ఇస్తామని చెప్పి కేవలం కొద్ది మంది కూలీలకు ఇచ్చి గత పది సంవత్సరాలుగా కూలీలకు పనిముట్లు ఇవ్వడం లేదని అన్నారు పనిచేసే చోట టెంటు మరియు మంచినీళ్లు ఏర్పాటు చేయడం లేదని వారం వారం రావలసిన కూలీ డబ్బులు 5,6 వారాలుగా పెండింగ్ లోనే ఉంటున్నాయని దీంతో కూలీలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రభుత్వం నిర్ణయించిన 307 రూపాయలు ఎవరికి అందని పరిస్థితిలో ఏర్పడ్డాయని కేవలం 150 నుండి 200 కు మించడం లేదని కొలతలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు పే స్లిప్పులు ఇవ్వకపోవడంతో కూలీలు తమకు ఎంత కూలి చెల్లిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు ప్రభుత్వం వెంటనే ఈ సమస్యల పరిష్కారం కోసం దిగి వచ్చే విధంగా ఈనెల 30 న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి మీసాల శీను మండల కమిటీ సభ్యులు గుండ్ల మహేష్లిమంచిని పద్మ సోమ పద్మ బద్రి నీలమ్మ తనగల దేవి పెరుమళ్ళ పావని శ్రీపతి భారతమ్మ ఈదుల కలమ్మ బండారి వసంత సంగం వినోద తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు శ్రీ గురు పీఠం ఆహ్వాన పత్రిక అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 28:



తెలంగాణ మెదక్ జిల్లా శివంపేట మండలం గూడూరు గ్రామంలో మొట్టమొదటిసారిగా నిర్మించిన జగద్గురు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి కలియుగ అవతార్ల మరియు గురుపరంపర అద్భుత దేవాలయము ఆది వృక్షాల సహిత పంచవటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జూన్ మూడవ తారీకు నుండి ఐదో తారీకు వరకు జరిగే దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా గౌరవనీయులు మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ రాజ్ గారిని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ తరపున ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్, గౌరవ సభ్యులు జి. శ్రీనివాస్ గౌడ్, రాజ్యం బిక్షపతి కలిసి ఆహ్వానించడం జరిగింది.కలెక్టర్ గారు స్పందిస్తూ తప్పకుండా ఐదో తారీఖున జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వస్తానని తెలిపారు. అని భక్త మహాశయులందరికీ తెలియజేస్తున్నాము, అదేవిధంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ నగేష్ గారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించడమైనది.వారు స్పందిస్తూ తప్పకుండా ప్రతిష్ట కార్యక్రమానికి వస్తావని తెలియజేశారు.

# మధిరలోఘనంగాయన్.టి.ఆర్జయంతి వేడుకలు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు,



ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తన అసమాన నటనా వైదుష్యంతో తెలుగుజాతి గుండెల్లో కొలువైన విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు తెలుగుదేశం తమ్ముళ్లు ఈరోజు మధిరలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఐటిడిపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, జిల్లా మాజీ బాధ్యులు వంగాల రామకోటి పట్టణ టిడిపి కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు మధిర రూరల్ పార్టీ అధ్యక్షుడు మార్నేడి పుల్లారావు, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, మహిళా నాయకురాలు కోనేరు రాణి మేడేపల్లి రాణి తదితరులు యన్.టి.ఆర్. విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో నే తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు రామారావు గారని మహిళలు బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ఆయన కృషి చేసారని కొనియాడారు. అనంతరం పార్టీ శ్రేణులతో ర్యాలీ గా జిలుగమాడు, క్లబ్ సెంటర్, నందిగామ రోడ్, అంబేద్కర్ సర్కిల్ లో వున్న యన్.టి.ఆర్. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి ఘటించారు. వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు వితరణతో అన్ని సెంటర్లలో మజ్జిగ పాకెట్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చావా శివాజి వాసిరెడ్డి నాగేశ్వరరావు చెరుకూరి కృష్ణారావు, పాశం రామనాధం వేల్పుల కొండ ములకలపల్లి వినయ్ గూడెల్లి నాగేశ్వరరావు కట్టా సుధీర్ యర్రం వెంకటకృష్ణ, యస్.కె.జానీ, గద్దల కృష్ణ, వాసిరెడ్డి ఈశ్వరరావు, నాగులంచ శ్రీనివాసరావు, భరత్ గడ్డం మల్లిఖార్జునరావు చటారి ముసలి, కొత్తమాసు రామారావు, చెన్నం స్వామి, వినుకొండ కృష్ణమూర్తి, వీరవల్లి కోటేశ్వరరావు కొమ్మూరి నాగార్జున మువ్వా రాజేష్ కేశవపట్నం రామయ్య, గద్దల నరసింహారావు బోణాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా మేడి శ్రీనివాస్

– సత్కరించిన కుటుంబ సభ్యులు భువనగిరి మే 28 ప్రజా గొంతుక ప్రతినిధి



ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్ హాస్టల్ కి చీఫ్ వార్డెన్ గా మేడి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నలు అయిన మేడి వెంకటేష్, రమేష్ మేడి లు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాస్ స్వస్థలం నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, వట్టిమర్తి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేడి లింగయ్య – మారమ్మ లకి మూడవ సంతానం. పెద్ద అన్న వెంకటేష్ (ప్రభుత్వ ఉపాధ్యాయులు), రెండవ అన్న రమేష్ మేడి ( ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏడిఈ) గా విధులు నిర్వహిస్తున్నారు చివరి వారైనా శ్రీనివాస్ చీఫ్ వార్డెన్ గా ఎంపికవ్వడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## పశువుల అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్ట నిఘా : ఎస్సై సుధీర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ / రాయికల్ మే 28



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆవులు మరియు పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జగిత్యాల జిల్లా సరిహద్దు బోర్నపల్లి గ్రామంలో పశు వైద్యాధికారుల పర్యవేక్షణలో 24 గంటలు పోలీసుల నిఘా లో చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయడమైనది. ఎవరైనా పశువుల అక్రమ రవాణా చేసినట్లయితే వారిపైన కఠిన చర్యలు. తీసుకోబడును. అదే విధంగా ఎవరైనా పశువుల అక్రమ రవాణా చేసే సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలి కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని స్వయంగా అట్టి వాహనాలను ఆపవద్దని రాయికల్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధీర్ రావు తెలిపారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో పాల్గొనండి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



గురువారం రోజున తేది-29-05-2025 నాడు చౌటుప్పల్ మండలం లోని స్వాముల వారి లింగోటం, గ్రామ పంచాయతీ వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమము ను ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలతో నిర్వహించడం జరుగుతుంది.కావున గౌరవ ప్రజా ప్రతినిధులు మరియు రైతులు వచ్చి విజయవంతం చేయవలసినదిగా మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు తెలియజేశారు.

## ప్రతి పేదవాడిసొంతింటికలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ద్వేయం

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవాడికి న్యాయం జరుగుతుంది

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో మద్దూరి వరలక్ష్మి మద్దూరి శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న సీనియర్ నాయకులు కేజె ప్రసాద్ గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు హైతవాద రాజేందర్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు ఎన్ బాలరాజ్ గోల్కొండ శ్రీనివాస్ విద్యా కమిటీ చైర్మన్ గ్రామ పెద్దలు మద్దూరి చంద్రయ్య మద్దూరి చంద్రమోహన్ మాధురి పద్మారావు ఎలిటం బిక్షపతి తదితరులు పాల్గొనడం జరిగింది..

## కొద్దిపాటి వర్షానికి ఇళ్లలోకి నీరు,

ముంపు ప్రాంతాలను సందర్శించిన మాణిక్ యాదవ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం మే 28,



పటేల్ గూడ పరిధిలోని కాలనీలు కొద్దిపాటి వర్షానికే ఇళ్లలోనికి నీరు చేరిందని తెలుసుకున్న ఐలాపూర్ మాణిక్ యాదవ్ వెంటనే స్పందించి కాలనీలను సందర్శించారుపటేల్ గూడ పరిధిలోని పలు కాలనీలు తక్కువ వర్షానికే నీటమునిగిన నేపథ్యంలో, కాలనీవాసుల విజ్ఞప్తిపై బీఆర్ఎస్ యువనేత ఐలాపూర్ మాణిక్ యాదవ్ స్వయంగా ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారని గుర్తించి, వెంటనే డ్రైనేజీ మార్గాలను శుభ్రపరచి నీటి ప్రవాహాన్ని సులభతరం చేసే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.అలాగే, ప్రజలు ఆందోళన చెందకూడదని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు.

## జిల్లాలో బాల్యవివాహాలు, అక్రమ దత్తత, బాలలపై జరిగే ఆగాయిత్యాలు అరికట్టాలి.

జిల్లాకు చెందిన 13 సంవత్సరాల బాలసదానం పాపను మార్గదర్శకాలు ప్రకారం పుదుచ్చేరీ చెందిన దంపతులు దత్తత

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి మే 28)





జిల్లాలో బాల్యవివాహాలు, అక్రమ దత్తత, బాలలపై జరిగే ఆగాయిత్యాలు అరికట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లాకు చెందిన 13 సంవత్సరాల బాలసదానం పాపను %జూా=ూా% అనేది కేంద్ర ప్రభుత్వం ద్వారా నియమించబడిన సంస్థ, భారతీయ పిల్లల దత్తతను పర్యవేక్షిస్తుంది. ఈ మార్గదర్శకాలు అనుగుణంగా అమ్మాయిని అదికారీకంగా దత్తతకు ఇవ్వడం జరిగింది ఈ అమ్మాయిని పుదుచ్చేరీ చెందిన దంపతులు దత్తత తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాకి చెదిన ఎవరైనా పిల్లలను దత్తత తీసుకోవల జిల్లా బాలల పరిరక్షణ విభాగం మెదక్ జిల్లా గారిని సంప్రదించాలని తెలిపారు. అనంతరం బాల్యవివాహాలు మరియు బాలలపై జరిగే ఆగాయిత్యాల ను అరికటండీ అని కరపత్రాలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ మరియు జిల్లా సంక్షేమ అధికారిని హైమావతి ల చేతుల మీదుగా విడుదల చేయ జరిగింది.

## యం ఎస్ పి యం ఆర్ పి ఎస్ ఖమ్మం జిల్లా అత్యవసర సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఖమ్మం జిల్లా కేంద్రం అంబేద్కర్ భవన్ నందు యం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ అధ్యక్షేతన యం ఎస్ పి యం ఆర్ పి ఎస్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతున్న ఖమ్మం ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ భారతదేశ చరిత్రలో సామాజిక న్యాయం కోసం పోరాడిన ఏకైక వ్యక్తి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ని స్థాపించి 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అనేక పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణను ప్రభుత్వాలు మెడలు వంచి చట్టం చేసుకున్న ఘనత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కి దక్కుతుంది. ఈ సుదీర్ఘ పోరాటాలను దగ్గరుండి చూసిన ప్రధాని నరేంద్ర మోడీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కికేంద్ర ప్రభుత్వం అత్యున్నత పురస్కారం పద్మశ్రీని కట్టబెట్టిందిఅవార్డును చేతబట్టుకొని ఉద్యమాల పురిటిగడ్డ వరంగల్ కేంద్రానికి 31/5/25 ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుండి రైలు మార్గం ద్వారా చేరుకుంటారు అందుకు ఖమ్మం జిల్లా నుండి యం ఎస్ పి యం ఆర్ పి ఎస్ అన్ని అనుబంధ సంఘాల గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా నుండి వందలాది వాహనాలతో తరలి వెళ్లి ఎస్సీ వర్గీకరణ సాధకుడికి పద్మశ్రీ అవార్డు గ్రహీతకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకాలని పిలుపునివ్వడం జరిగింది. యం ఆర్ పి ఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ఇసినేపల్లి అశోక్, యం ఆర్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కూరపాటి సునీల్ మాదిగ యం ఎస్ పి యం ఆర్ పి ఎస్ మండల జిల్లా రాష్ట్ర జాతీయ నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, చిలక నాగరాజు, గాజుల నరసింహారావు తూరుగంటి రాము బాకీ శ్రీను, మంద గోపాలరావు,గొల్లమందల ముత్తారావు,చింతిరాల నాగభూషణం, తోళ్ళ సురేష్, దొడ్డేల సైదులు, సూర్య పల్లి నాగేశ్వరరావు,తోళ్ళ వెంకన్న, మాజీ సర్పంచ్ సల్మాన్, కోట బలరాం,మాదాసు వెంకన్న, కనకం జనార్ధన్, పగిడిపల్లి బాబు, రాయబా రపు ఉపేందర్, పగిడిపల్లి రవీందర్, చిర్రా ఉపేందర్, చాట్ల రాజేష్, సూరేపల్లి వెంకటరత్నం బుట్టి శ్రీను చాగంటి, తదితరులు పాల్గొన్నారు.సామాజిక ఉద్యమాభివందనాలతో తూరుగంటి అంజయ్య మాదిగ యం ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు

## విద్యాభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు

గండీడ్ మే 28 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం




పి టి ఏ ఫిలడెల్ఫియా తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో కందగట్ల వరప్రసాద్ మరియు అతని కుటుంబం పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ బాలుర గండీడ్ పాఠశాలలో పలు విద్యాభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు ప్రసాద్ బాలుర ఉన్నత పాఠశాలను దత్తత తీసుకొన్నారుఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పదిమంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను,50 మంది విద్యార్థులు 50 మంది విద్యార్థినిలకు స్పోర్ట్స్ డ్రెస్ రూ50,000 విలువైన%ు% ప్రయోగశాల సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ జనార్ధన్ కి అందజేశారుఅలాగే స్థానిక హాస్టల్ కు రంగు వేయించడం, సెక్యూరిటీ లో భాగంగా 8 సీసీ కెమెరాలు, ఆర్వో యూనిట్, రెండు కంప్యూటర్లు ఇన్వర్టర్ పిల్లలు వస్తువులు ఉంచుకునే ఐదు బీరువాలు(అరల)మొత్తం మీద ఐదు లక్షల పైచిలుకు విలువ గల వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పి టి ఏ ఆధ్వర్యంలో చేస్తున్న వేరువేరు కార్యక్రమాలని ఉపయోగించుకొని కమ్యూనికేటివ్ స్కిల్స్ డెవలప్ చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి రావాలని అన్నారు. పి టి ఏ వ్యవస్థాపకులు రవి ప్రకాష్ మే రెడీ కు మరియు ఇటువంటి విద్యాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పిటిఏ ఇంచార్జ్ శ్రీకాంత్, ప్రసాద్ సార్ మిత్రులు అయిన కమల్, సాయి , పి టి ఏ కోఆర్డినేటర్ మహిపాల్ రెడ్డి ,విద్యా వారధి ఇన్చార్జ్ వి జనార్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య ఏ శ్రీవాణి ప్రణీత సత్తయ్య తోబాటు విద్యా వారధిలో పాల్గొనే విద్యార్థులు ఐఏఎస్ ఫౌండేషన్ కోర్సులో పాల్గొనే విద్యార్థులు, డైరీ రాసే విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 28 (ప్రజాగొంతుక) :**



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఎన్టీఆర్ నగర్ లో గల సోఫా కాలనీ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కాలనీ వాసులతో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ కాలనీ అధ్యక్షులు రాజు నాయక్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సుమన్ ,వేణు గోపాల్ రెడ్డి , కృష్ణ , హీరియ నాయక్, కలియ నాయక్, శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ సోఫా కాలనీ వాసులు, స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

E-Paper.prajagonthukadigital.net
ప్రజా గొంతుక
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక
గురువారం 29 మే 2025

# మహమ్మదాబాద్ తహసిల్దార్ గా విద్యాసాగర్ రెడ్డి

మహమ్మదాబాద్ మే 28 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల తహసీల్దార్ గా విద్యాసాగర్ రెడ్డి బుధవారం పదవి బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ తిరుపతయ్య ట్రాన్స్ఫర్ పై నారాయణపేట జిల్లాకు వెళ్లగా రాజాపూర్ లో పనిచేసిన విద్యాసాగర్ రెడ్డి మహమ్మదాబాద్ కు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ ను ప్రజాసంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు భూసమస్యలు తీరుస్తానని,ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు.

# మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గర్వకారణం

హస్నాబాద్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాగి వెంకన్న
తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మాదిగ జాతిని తలెత్తుకునేలా చేసిన మహానుభావుడు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పద్మశ్రీ పురస్కారం భారత రాష్ట్రపతి చేతుల మీదుగా తీసుకోవడం .మాదిగ జాతికి గర్వకారణమని మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుమాగి వెంకన్న అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాల పరివర్తకు అణగారిన వర్గాల ఆశాజ్యోతి చిన్నపిల్లల గుండె జబ్బుల ఆపరేషన్ ప్రభుత్వమే ఉచితంగా చేయాలని కోరుతూ ఉద్యమం నడిపిన గొప్ప మానవతావాది వృద్ధుల వికలాంగుల పెన్షన్ల సైతం పెంచాలని కోరుతూ ఉద్యమం నడిపిన మహోన్నత వ్యక్తి మందకృష్ణ మాదిగ.అని ఈ సందర్భం గా ఆయన హర్షం వ్యక్తం చేశారు,

# ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు అర్పించిన జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 28 (ప్రజాగొంతుక) :



విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామా రావు(ఎన్టీఆర్) 102వ జయంతిని పురస్కరించుకుని వసంత్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్,కావూరి ప్రసాద్,ఉరిటి వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,కట్ల శేఖర్ రెడ్డి,సౌందర్య రాజన్,రమణ,వెంకట్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు..

# మేయర్ గద్వాల్ విజయ లక్ష్మిని కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 28 (ప్రజాగొంతుక) :




జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ని బుధవారం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, అలాగే డివిజన్ లోని పలు అభివృద్ధి పనులను కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు సాయిశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్ ఉన్నారు.

# నేడు కరెంటు సరఫరాలో అంతరాయం

మహమ్మదాబాద్ మే 28 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటు సరఫరా లో అంతరాయం ఉంటుందని ఎడి మద్దిలేటి, ఏఈ సత్యం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహమ్మదాబాద్ 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో పనులు జరుగుతున్న కారణంగా కరెంటు సరఫరా లో అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం గ్రామ పరిధిలోని గోరిగడ్డ తండా గ్రామ పంచాయతీలో కేతావత్ రూప్లీ గోబ్రియా నాయక్ కు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారులకు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పుల్య నాయక్, లావుడ్య రాములు,పాండు, అంబిదాస్,కేతావత్ జానీ,చందర్, గోపాల్,వడిత్య శంకర్,పత్తి,సేవ్య నాయక్,గోవర్ధన్,బాలు,పులియా నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# నిరుపేద విద్యార్థులకు సంస్థ చేయూత అభినందించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

గండీడ్ మే 28 ప్రజా గొంతుక న్యూస్




మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో నిరుపేద విద్యార్థులకు ఉపశిక్షణ,సహాయ కార్యక్రమాలలో భాగంగా ఫిలడెల్ఫియా తెలంగాణ అసోసియేషన్ ( పి టి ఏ) అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "విద్య వారధి" కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత సైకిళు మరియు టీ షర్ట్స్ పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే%ఃడ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరై,విద్యార్థులకు స్వయంగా సైకిళ్లు, టీ షర్ట్స్ అందజేశారు. కార్యక్రమంలో. తెలంగాణ పి టి ఏ ఇంచార్జ్ శ్రీకాంత్ ప్రసాద్ మిత్రులు అయినా కమల్ సాయి, పి టి ఏ కోఆర్డినేటర్ మైపాల్ రెడ్డి, విద్యా భారతి ఇన్చార్జి బి జనార్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, ఏ శ్రీవాణి, ప్రణీత సత్తయ్య, విద్యా వారధిలో పాల్గొనే విద్యార్థులు ఐఏఎస్ ఫౌండేషన్ కోర్సుల్లో పాల్గొన్న విద్యార్థులు డ్రైరీ రాసే విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ లు అమలు చేయాలి

పొనుగోటి రంగా ప్రజా గొంతుక న్యూస్,( మే 28) మునగాల:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లపై జీవో జారీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి రంగా అన్నారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులు, బీసీ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజర్వేషన్ల అమలు ప్రక్రియ పై ముందు కెళ్లాలని కోరారు. పార్టీల పరంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. అలాకాకుండా చట్టపరంగా బీసీల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.చలో ఢిల్లీ నిర్వహించి ఈ అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తా మని తెలిపారు. బిసిలకు 42% రిజర్వేషన్ అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం పై నెట్టేసి తప్పించుకుంటే భవిష్యత్తులో వెయ్యి మంది తో కలిసి అమర నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు మొగిలిచర్ల సత్యనారాయణ, రావులపెంట రాజబాబు, మేకపోతుల వెంకటేశ్వర్లు, పింగిలి వెంకన్న, గండు నారాయణ, రావులపెంట పరుశురాములు, తుమ్మల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# హాలియా మునిసిపాలిటీలో ఆస్తి పన్ను డిమాండ్నోటీసులపంపిణీ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం : మే 28



హాలియా మునిసిపాలిటీలో ఆస్తి పన్ను డిమాండ్ నోటీసుల పంపిణీ కార్యక్రమం శరవేగంగా కొనసాగుతోంది. మునిసిపాలిటీ పరిధిలోని గృహాలన్నింటికీ మునిసిపల్ సిబ్బంది ఇంటింటికి వెళ్లి నోటీసులు అందజేస్తున్నారు.గతంలో ఏప్రిల్ నెలలో తమ ఆస్తి పన్నులను చెల్లించిన పౌరులు 5 శాతం రాయితీ పొందినందుకు మునిసిపాలిటీ వారికి ధన్యవాదాలు తెలియజేస్తోంది. మిగిలిన పన్నుదారులు కూడా చురుకుగా స్పందించి సెప్టెంబర్ 2025 లోపు తమ ఆస్తి పన్నును తప్పనిసరిగా చెల్లించాలని మనవి.ఈ గడువు ముగిసిన అనంతరం చెల్లించే పన్నులపై వడ్డీ (ఇంట్రెస్ట్) వర్తించనుంది, కావున గడువు లోపు చెల్లింపుతో వడ్డీ మినహాయింపు లాభాన్ని పొందగలరు.ప్రియమైన హాలియా పౌరులారా, మీరు చెల్లించే ఆస్తి పన్ను నగర అభివృద్ధికి మూలాధారం. కావున తమ తమ బాధ్యతను గుర్తించుకుని, మునిసిపాలిటీకి పూర్తి సహకారం అందించి సమయానికి పన్ను చెల్లించగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.మునిసిపాలిటీ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. అందరూ ముందుకు వచ్చి ఆస్తి పన్ను చెల్లింపులో భాగస్వాములు కావాలని కోరుతున్నాము.

# ఎన్టీఆర్ జయంతి వేడుకలలో పాల్గొన్న పాశం రఘుపతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




చౌటుప్పల్ మండల కేంద్రంలో ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 102 వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధికార ప్రతినిధి పాశం రఘుపతి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని అన్నారు.నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినటువంటి గొప్ప మహా నాయకుడు అని, తారక రామారావును తెలుగుజాతికి ఎన్నటికీ మరువలేదని, ప్రపంచం గర్వించదగ్గ గొప్ప నాయకుడు అని బడుగు బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చినటువంటి నాయకుడని,నిస్వార్థంగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించినటువంటి గొప్ప నాయకుడని అన్నారు.



# చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యం:

మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్
ప్రజా గొంతుక న్యూస్,(మే28) సూర్యాపేట:

చదువు ద్వారానే అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ ఐఎంఏ ఫంక్షన్ హాల్లో శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 2025 మార్చి లో జరిగిన 10వ తరగతి పరీక్షలో 450 మార్కులు కంటే ఎక్కువ మార్కులు సాధించిన 127 మంది యాదవ విద్యార్థులకు 4 లక్షల నగదు ప్రోత్సాహక బహుమతిని పంపిణీ చేశారు. ట్రస్టు చైర్మన్ ఊర రామూర్తి యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ నీతి నిజాయితీ గల యాదవులు విద్య, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం కావాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు గ్రంధాలయాలు, టీవీ ల ద్వారా విజ్ఞాన%శీ% పొందాలని కోరారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి తరువాత ఐదు సంవత్సరాలు కష్టపడి, ఇష్టపడి చదవాలనారు. లగ్జరీ జీవితం కావాలంటే చదువు తో నే సాధ్యమని పేర్కొన్నారు. మట్టిలో మాణిక్యాలను తీయడానికి శ్రీ కృష్ణ సేవా ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందనారు. మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ మాట్లాడితూ సూర్యాపేట జిల్లా యాదవ్ విద్యార్థులకు బడుగు బలహీన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. శ్రీ కృష్ణ సేవా ట్రస్టు ను మరింత బలోపేతం చేయాలన్నారు. ముందుగా నకిరేకల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య యాదవ్ కేరీర్ గైడన్స్ అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమం లో శ్రీ కృష్ణ ట్రస్టు సభ్యులు మర్యాద సైదులు యాదవ్, పోలేబోయిన నర్సయ్య యాదవ్, రాము యాదవ్, గొడ్డేటి సైదులు యాదవ్, కోడి సైదులు యాదవ్, మహేష్ యాదవ్, వజ్జ వీరయ్య యాదవ్, ఊర గాయత్రి యాదవ్, సుంకర బోయిన వెంకన్న యాదవ్, తూము వెంకన్న యాదవ్, శ్రీమాన్ యాదవ్, ఎల్లగాబోయిన మధు యాదవ్,తదితరులు ఉన్నారు.

# కార్పొరేటర్, అధికారులతో కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన హైడ్రా కమీషనర్

శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 28 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా యుద్ధప్రతిపాదకన చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులలో భాగంగా హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఆకస్మిత తనిఖీలో భాగంగా జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్ లతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కల్వర్ట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే గాంధీ చొరవతో అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువవచ్చి ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. అనంతరం గోపీచెరువులో ఉన్న మురికి నీటిని తొలగించమని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా డ్రైనేజీ నీరు చెరువులో నిలవకుండా ఉంటుందని, డ్రైనేజీ నీటి వల్ల చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయిందని దోమలబారి నుండి ఉపశమనవుతుందని సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని హైడ్రా కమీషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు అందుకు రంగనాథ్ శానుకూలంగా స్పందిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైడ్రా సంబంధిత అధికారులు, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నటరాజ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు..

# బూత్ స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలి.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశం మధిర పట్టణ బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగినది.ముఖ్య అతిధులు పాలేరు ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా శక్తి కేంద్ర ప్రముఖ్ మందడపు సుబ్బారావు,సహా ప్రముఖ్ జ్వాలా నరసింహారావు, మధిర ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి రాష్ట్ర ఎస్ సి మోర్చా కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నీ మండలంలో ప్రతి బూత్ స్థాయిలో పటిష్టమైన పార్టీ నిర్మాణం జరగాలని అన్నారు. ప్రజా సమస్యలు పై ద్రుష్టి పెట్టి ప్రజల పక్షాన పోరాటం చెయ్యాలని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పధకాలు ప్రజలకు అందేలా ప్రతి నాయకులు కార్యకర్తలు పని చెయ్యాలని సూచించారు. ప్రతి మండలంలో శక్తి కేంద్ర ఇంచార్జి ప్రముఖ్ లను ఏర్పాటు జరగాలని కోరారు. పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చెయ్యాలని,స్థానిక ఎన్నికల్లో గెలుపే ద్యేయం గా మండల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పని చెయ్యాలని సూచించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు జిల్లా ఉపాధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు నాగేశ్వరావు జిల్లా నాయకులు అనగాని రామారావు జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు కృష్ణారావు, బోనకల్లు జిల్లా %ంఎ% మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్,జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు జంపాల రవి, జిల్లా నాయకులు గుండా చంద్రశేఖర్ రెడ్డి,వీరపనేని అప్పారావు,సీనియర్ నాయకులు యోగేశ్వరావు,మీనుగు శంకర్, జడ కృష్ణ, సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి,నున్నా వెంకయ్య,ముదిగొండ ప్రధాన కార్యదర్శి మెట్టెల వినయ్ వివిధ హోదా ల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదిగ జాతికి అరుదైన గౌరవం

**రాష్ట్రపతి చేతులమీదుగా మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి గర్వకారణం.ఎమ్మార్పియస్ గ్రామ కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్.**

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎమ్మార్పియస్ గ్రామ కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్ మాట్లాడుతూ ఈ విదంగా అన్నారు.సామాజిక ఉద్యమాల పరివర్తకు అణగారిన వర్గాల ఆశాజ్యోతి చిన్నపిల్లల గుండె జబ్బుల ఆపరేషన్ ప్రభుత్వమే ఉచితంగా చేయాలని కోరుతూ ఉద్యమం నడిపిన గొప్ప మానవతావాది వృద్ధుల వికలాంగుల పెన్షన్ల సైతం పెంచాలని కోరుతూ ఉద్యమం నడిపిన మహోన్నత వ్యక్తి మందకృష్ణ మాదిగ పద్మశ్రీ పురస్కారం భారత రాష్ట్రపతి చేతుల మీదుగా స్వీకరించి 31వ తేదీన తెలంగాణ గడ్డ వరంగల్ పై అడుగుపెడుతున్న సందర్భంగా ముద్దుకృష్ణ మాదిగ కు స్వాగతం పలకడం కోసం ఎంమ్మార్పిఎస్ మరియు అనుబంధ శ్రేణులు సామాజిక ఉద్యమ నాయకులు ప్రజాస్వామిక వాదులు వేలదిగా తరలివచ్చి అపూర్వ స్వాగతం పథకాలని ఎమ్మార్పిఎస్ కుల్కచర్ల గ్రామ ప్రధాన కార్యదర్శి కోరారు.